విశాలాంధ్ర గోదావరి జిల్లా

ఏలూరు, పశ్చిమగోదావరి

ఎంఎల్సి ఓట్ల లెక్కింపునకు ఏర్పాట్లు పూర్తి

- జాయింట్ కలెక్టర్ పి. అరుణ్ బాబు

విశాలాంధ్ర-ఏలూరు: జిల్లాలో స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల ఓట్ల లెక్కింపు కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని జిల్లా జాయింట్ కలెక్టర్, రిటర్నింగ్ అధికారి పి. అరుణ్ బాబు చెప్పారు. ఎమ్మెల్సీ ఎన్నికల కౌంటింగ్ ఏర్పాట్లపై బుధవారం పాత్రికేయులతో జేసీ అరుణ్ బాబు మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికల ఓట్ల లెక్కింపు కార్యక్రమం ఈనెల 16వ తేదీ ఉదయం గం. 8లకు ఏలూరు ఎంపిడిఓ కార్యాలయంలో ఏర్పాటుచేసిన కౌంటింగ్ సెంటర్లో ప్రారంభమవు తుందన్నారు. ఉదయం గం. 7లకు ఎన్నికల పరిశీలకులు, ఏజెంట్ల సమక్షంలో స్ట్రాంగ్ రూమ్ తెరిచి 8 గంటలకు ఓట్ల లెక్కింపు ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఓట్ల లెక్కింపునకు మొత్తం 5 టేబుల్స్ ఏర్పాటు చేశామన్నారు. కౌంటింగ్ సిబ్బందితో పాటు, ఆయా అభ్యర్థుల ఏజెంట్లు కూడా ఓట్ల కౌంటింగ్ ప్రక్రియను పరిశీలిస్తారన్నారు. మొదట కౌంటింగ్ టేబుల్స్ వద్ద లెక్కింపు ప్రక్రియ జరుగు తుందని తదుపరి రిటర్నింగ్ అధికారి టేబుల్ వద్ద జరుగుతుందన్నారు. స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి ఉమ్మడి గోదావరి జిల్లాలో 1105 ఓట్లకు గాను సోమవారం జరిగిన పోలింగ్‌లో 1088 ఓట్లు పోలయ్యాయన్నారు. కౌంటింగ్ సెంటర్ పరిసర ప్రాంతాలలో 144 సెక్షన్ అమలులో ఉంటుందని జేసీ అరుణ్ బాబు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ అపూర్వ భరత్, ఆర్డీఓ పెంచెల్ కిషోర్, డీఆర్డీఏ పీడీ విజయరాజు, వ్యవసాయశాఖ జెడి వై. రామకృష్ణ, ఏలూరు తహసీల్దార్ సోమశేఖర్ ప్రభృతులు పాల్గొన్నారు.

ఇంటర్ పరీక్షా కేంద్రం కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

విశాలాంధ్ర-భీమవరం: భీమవరం మండలం చినమిరం శ్రీచైతన్య కాలేజీలో బుధవారం ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాన్ని జిల్లా కలెక్టరు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లా డుతూ ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణలో మాస్ కాపీయింగ్ జరగకుండా కట్టు దిట్టమైన చర్యలు తీసుకోవా లన్నారు. పరీక్షల నిర్వహణ అంతా సిసి టీవీలతో పర్యవేక్షణను జిల్లా కలెక్టరు స్వయంగా పరిశీలించారు.వేసవి దృష్ట్యా పరీక్షా కేంద్రాలలో త్రాగునీటి , తది తర మౌళిక సదుపాయాలకు చర్యలు తీసుకోవాలన్నారు. పరీక్షా కేంద్రానికి వచ్చే విద్యార్థిని ,విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆమె సూచించారు. జిల్లా కలెక్టరు వెంట తహశీల్దారు వై. రవి కుమార్, తది తరులు పాల్గొన్నారు.

ప్రసాద్‌కు జాతీయస్థాయి ఉత్తమ కవితా పురస్కారం

విశాలాంధ్ర-తణుకు: జాతీయ స్థాయి కవితల పోటీల్లో తణుకు పట్టణానికి చెందిన కవి వి.ఎస్.వి ప్రసాద్ రచించిన అరిష్టాలకు మూలాలు అనే కవితకు జాతీయ స్థాయిలో ఉత్తమ కవితా పురస్కారం లభించింది. ఈ అవార్డును విశాఖపట్నంలోని పల్లంటి ఆదిలక్ష్మి చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ఈ నెల 10 న చినవాల్తేరులోని లిల్లీ వైడ్స్ క్లబ్ నందు నిర్వహించిన సభలో ప్రశంసా పత్రము, జ్ఞాపిక, నగదును అందజేసి ఘనంగా సన్మానించారు. సందర్భంగా కవి ప్రసాద్ మాట్లాడుతూ అవార్డును అందుకోవడం చాలా ఆనందంగా ఉందని, తాను రచించిన కవితలకు ఇప్పటికీ 355 పురస్కారాలను అందుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సభ అధ్యక్షులు పల్లంట వెంకట రామకుమార్, ఆంధ్ర విశ్వవిద్యాలయ తెలుగు భాషా చార్య ఏ.ఈశ్వరమ్మ, పివీఎస్ నారాయణరావు, కె.రఘువీరా, ఎ.అప్పారావు, మల్లిక్, తణుకు పట్టణ సాహితీవేత్తలు ప్రసాదుకు అభినందనలు తెలియజేశారు.

న్యాయ విజ్ఞాన సదస్సు

విశాలాంధ్ర- ఏలూరు: రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి సి.పురుషోత్తమకూర్ ఆధ్వర్యంలో శాశ్వత ప్రజా సమస్యల న్యాయ పీఠం చైర్ పర్సన్ మేరీ గ్రేస్ కుమారి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి. రాజేశ్వరి బుధవారం పాలగుడెం గ్రామంలో సచివాలయంలో న్యాయవిజ్ఞాన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా పర్మినెంట్ లోక్ అదాలత్ చైర్ పర్సన్ మేరీ గ్రేస్ కుమారి మాట్లాడుతూ త్వరితగతిన కేసులను రాజీ చేయడానికి లీగల్ సర్వీస్ అథారిటీ వారు కృషి చేస్తున్నారన్నారు. ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలో నూతనంగా శాశ్వత లోక్ అదాలత్ ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి యస్.సునీత, ఉప సర్పంచ్ తూతా నిరంజన్, ఏలూరు మండల డిప్యూటీ తాసిల్దార్ చలపతి రావు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కాన్షీరామ్ జయంతి

విశాలాంధ్ర -భీమవరం టౌన్ : బహుజన నేత కాన్షీరామ్ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీల కోసం ఎంతో శ్రమించి ఎన్నో ఉద్యమాలు నిర్వహించి దేశంలోనే ఒక దళిత మహిళ మాయావతిని యూపీ కి ముఖ్యమంత్రి చేసిన ఘనత కాన్షీరామ్‌దేనని రాజ్ ట్రస్ట్ అధ్యక్షుడు గంట రాజ్ కుమార్ అన్నారు. బుధవారం ఆయన 11వ వార్డు రాజ్ ట్రస్ట్ కార్యాలయంలో కాన్షీరామ్ 89వ జయంతి సందర్భంగా ఆయనకు నివాళులర్పించారు.దళిత ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు గంట సుందర్ కుమార్ మాట్లాడుతూ దేశంలోనే దళిత,గిరిజన, అణగారిన వర్గాల ప్రజల కోసం ఎన్నో పోరాటాలు చేసిన ఘనత కాన్షీరామ్‌దేనని అన్నారు.ఈ కార్యక్రమంలో దాసరి సతీష్,సాదే మహేష్,జిపి కరుణాకర్,కే నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

నిరాశ్రయులకు పోలీసుల ఆపన్న హస్తం

విశాలాంధ్ర-ఆగిరిపల్లి: మండలంలోని ఈదులగూడెం గ్రామంలో ఈ నెల13 వ తేదీ రాత్రి 11గంటల సమయంలో కరెంటు ఎర్త్ అయ్యి షార్ట్ సర్క్యూట్ అవ్వడం వల్ల పామాయిల్ మట్టలతో ఇల్లు కట్టుకుని జీవిస్తున్న సిలారపు మరియమ్మ, శిలారపు ఆశాలత అనే రెండు కుటుంబాలు, వారి పిల్లలు నివాసం కాలిపోయి సమస్తం కోల్పోయారు. ఆ కుటుంబ సభ్యులకు ఆగిరిపల్లి ఎస్ఐ నంబూరి చంటిబాబు,సిబ్బంది, మండల మహిళా పోలీసులు కలసి తక్షణ సహాయంగా నెలకు సరిపడా నిత్యావసర వస్తువులు, వంట సామాగ్రి, కుటుంబ సభ్యులందరికీ దుస్తులు, కొంత ఆర్థిక సహాయం అందించారు. పోలీసు వారి ఉదారతకు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలుపుకున్నారు.

జీవో నంబరు 1 రద్దు కోరుతూ

20న చలో అసెంబ్లీ విజయవంతం చేయాలి

సీపీఐ పశ్చిమ గోదావరి జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు

విశాలాంధ్ర -భీమవరం: సభలు, సమావేశాలు, ర్యాలీలు, రోడ్ షోలు నిషేధిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన అప్రజాస్వామిక చీకటి జీవో 1 రద్దు కోరుతూ ఈ నెల 20న తలపెట్టిన ఛలో అసెంబ్లీ విజయవంతం చేయాలని సీపీఐ పశ్చిమ గోదావరి జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు పిలుపు నిచ్చారు. బుధవారం భీమవరం ఆర్టీసీ ఎంప్లా యిస్ యూనియన్ కార్యాలయంలో జీవో 1 రద్దు ఐక్యవేదిక ఆధ్వర్యంలో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో భీమారావు మాట్లాడుతూ కందు కూరు, గుంటూరులలో జరిగిన సంఘట నలు సాకుగా చూపి రాష్ట్రంలో సభలు, సమా వేశాలు జరుపరాదంటూ భావప్రకటనా స్వేచ్ఛను హరిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన జీవోనంబరు 1 అప్రజా స్వామికమన్నారు. ప్రజా సమస్యలపై విపక్షాల ఉద్యమాలను అడ్డుకోవడా నికే రాష్ట్ర ప్రభుత్వం తెచ్చిన ఈచీకటి జీవో రద్దుకు అన్ని పార్టీలు, ఉద్యోగ, కార్మిక, ప్రజా సంఘాలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఛలో అసెంబ్లీ విజయవంతం చేయాలని భీమారావు కోరారు. సీపీఎం జిల్లా నాయకులు బి.వాసుదేవరావు రౌండ్ టేబుల్ సమావేశానికి అధ్యక్షత వహించి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వైఫల్యాలను ఎండగడుతూ ఉద్యమిస్తున్న విపక్షాల గొంతునొక్కడానికే రాష్ట్ర ప్రభుత్వం జీవో నంబరు 1 జారీ చేసిందన్నారు. ప్రతిపక్ష పార్టీల సభలకే ఈజీవో వర్తింప చేస్తున్నారని అధికార పార్టీ జరుపుకునే సభలు, సమావేశాలకు ఈ జీవో వర్తించడం లేదన్నారు. జీవో నంబర్ 1 రద్దుకు చేపట్టిన ఛలో అసెంబ్లీ విజయవంతం చేయడంలో సీపీఎం భాగస్వామ్యం అవుతుందన్నారు. సీపీఐ భీమవరం పట్టణ కార్యదర్శి చెల్లబోయిన రంగారావు మాట్లా డుతూ ప్రజా ఉద్యమాలపై ఉక్కుపాదం మోపుతూ బ్రిటిష్ కాలం నాటి నియంత చట్టాలను రాష్ట్ర ప్రభుత్వం ప్రజలపై రుద్దుతున్నదని, రాష్ట్ర ప్రభుత్వ దుర్మార్గపు విధానాలను ప్రతీఒక్కరూ ఎండ గట్టలన్నారు. మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్య క్షులు కిలారి మల్లేశ్వరరావు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు సనపల శ్రీనువాసు, జిల్లా ప్రధాన కార్యదర్శి కళింగ లక్ష్మణరావు, ఏపీ మహిళా సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి సికిలే పుష్పకుమారి, ఏపీ రైతు సంఘం జిల్లా నాయకులు చెల్లబోయిన వెంకటేశ్వరరావు, ఏఐటీయూసీ నాయకులు పాలా త్రిమూర్తులు తదితరులు మాట్లాడారు.

ప్రశాంతంగా ప్రారంభమైన ఇంటర్ పరీక్షలు

- మాస్ కాపీకి తావు లేకుండా పకడ్బందీ ఏర్పాట్లు
- ఉమ్మడి జిల్లాలో 106 పరీక్షా కేంద్రాలు
- ఆకస్మిక తనిఖీలు నిర్వహించిన పలువురు అధికారులు

విశాలాంధ్ర-ఏలూరు: ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమయ్యాయని ఆర్ఐఓ కె. చంద్రశేఖర బాబు తెలిపారు. ఈ పరీక్షలలో తొలి రోజు తెలుగు, హిందీ, సంస్కృతం, ఉర్దూకు సంబంధించి 35,007మంది విద్యార్థిని విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా వారిలో 33,427 మాత్రమే హాజరయ్యారు. మిగిలిన 1,580 మంది గైర్హాజరయ్యారు. ఈ పరీక్షలకు సంబంధించి జిల్లావ్యాప్తంగా 106 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఇంటర్మీడియట్ మొదటి, రెండవ సంవత్సరం వార్షిక పరీక్షలు బుధవారం నుంచి ప్రారంభమై ఏప్రిల్ 4వ తేదీ వరకు జరుగనున్నాయి. కొవిడ్ నిబంధనలతో ప్రతి రోజు ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్షలు నిర్వహించేందుకు కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు చేశారు. ఉదయం 8 గంటల నుంచి పరీక్షా కేంద్రాల్లోకి విద్యార్థులను అనుమతించి 8.45 గంటలకు ఓఎంఆర్ షీట్లను అందజేసారు. ప్రతి పరీక్షా కేంద్రంలో, ప్రిన్సిపల్ గదిలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి అక్కడే పరీక్షా పత్రాల సీల్ తీసి ఇన్విజిలేటర్ల ద్వారా విద్యార్థిని విద్యార్థులకు అందించారు. పరీక్షా కేంద్రాల్లో మంచినీటి వసతి, సీటింగ్, లైటింగ్‌తోపాటు అత్యవసర వైద్య సేవలందించే విధంగా ఏఎన్ఎం, ఆశావర్కర్ ఉండేలా చర్యలు తీసుకున్నారు. ఒక్కో పరీక్షా కేంద్రానికి చీఫ్‌సూపరింటెండెంట్లను, డిపార్టుమెంటల్ అధికారులను ఏర్పాటుచేసారు. జిల్లాలో 4 సిట్టింగ్, 3 ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలతో పరీక్షా కేంద్రాలను ఆకస్మిక తనిఖీ చేసేందుకు నియమించారు. ఎక్కడ ఎటువంటి మాస్ కాపీ తావులేకుండా పటిష్ట భద్రతను చేపట్టారు. ఏలూరు నగరంలో ఉన్న ఎస్.ఆర్.ఐ, చైతన్య, కోట దిబ్బ జూనియర్ కళాశాల ప్రాంతాల్లో జరుగుతున్న ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షా కేంద్రాలను ఏలూరు జిల్లా ఎస్పీ రాహుల్ దేవ్ శర్మ ఆకస్మిక తనిఖీలను కుడా నిర్వహించారు.

చెరువుల ఆక్రమణలు పూర్తిగా తొలగించాలి

విశాలాంధ్ర - లింగపాలెం : చెరువు గర్భాల ఆక్రమణలను పూర్తి స్థాయిలో తొలగించాలని సబ్ కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ మండల స్థాయి రెవెన్యూ అధికారులను ఆదేశించారు. లింగపాలెం మండలంలో పర్యటించిన ఈయన చెరువుల్లో ఆక్రమణలు ఉండకూడదని, వీలున్నంత త్వరలో వీటిని తీసివేసి చెరువులను కాపాడాలని అన్నారు. మండలంలో దాదాపు 145 ఎకరాలలోని చెరువుల ఆక్రమణలు తొలగించినట్టు తహశీల్దార్ ఆర్.వి.మురళీకృష్ణ వివరించారు. త్వరలో మిగిలిన ఆక్రమణలను తీసివేస్తామని సబ్ కలెక్టర్‌కు తహశీల్దార్ తెలిపారు. సబ్ కలెక్టర్ ధర్మాజీగూడెం, అయ్యపరాజుగూడెంలలో పర్యటించారు. ధర్మాజీ గూడెంలో సినిమా హాలు రెన్యూవల్‌కు పెట్టుకున్న ప్రపోజల్స్‌ను పరిశీలిం చారు. అయ్యపరాజుగూడెంలో ఒక రైతు తనకున్న 23 సెంట్ల వ్యవసాయ భూమిని నివాస స్థలంగా మార్చాలని కోరటంతో దీనిని పరిశీలించారు. ఈయనతోపాటు రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ బలరామకృష్ణ, గ్రామ రెవెన్యూ అధికారులు శారద, దుర్గారావు, ప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు.

కులం పేరుతో దూషించిన వ్యక్తిపై కేసు నమోదు

విశాలాంధ్ర-ఉండి: ఆక్వా చెరువు లీజు పూర్తయినా ఇంకా చెరువు యజమానికి అప్పగించట్లేదని అడగడానికి వెళ్లిన వ్యక్తిపై దుర్భాషలాడిన సంఘటన ఉండి మండలం చెరుకువాడ గ్రామంలో జరిగింది. పోలీసులు అందించిన వివరాలు ప్రకారం. ఆకివీడు మండలం ఐ భీమవరం గ్రామానికి చెందిన కనుమూరి వెంకట సూర్యనారాయణ రాజుకు చెరుకువాడలో ఆక్వా చెరువులు ఉండగా వాటిని వెంప గ్రామానికి చెందిన కలిదిండి రామచంద్ర రాజుకు లీజుకు ఇచ్చారు. లీజు పూర్తయినా రామచంద్ర రాజు తన యజమానికి చెరువు అప్పగించకపోవ డంతో మద్ద జాన్ మోషే అనే వ్యక్తి, సూర్యనారాయణ రాజు కుమార్తెలు వెళ్లి తమ చెరువు ఖాళీ చేసి ఇమ్మని అడగా రామచంద్ర రాజు మరో 5గురు వ్యక్తులు వెళ్లిన వారిని దుర్భాషలాడి అసభ్య పదజాలంతో దూషించారని మద్ద జాన్ మోషే ఇచ్చిన ఫిర్యాదు మేరకు కలిదిండి రామచంద్ర రాజుపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసినట్టు ఇన్‌చార్జి ఎస్సై ఏజిఎస్ మూర్తి తెలిపారు.

ఉపాధి హామీలో వైసీపీ లీలలు ఎన్నో?

- జెండా మార్చినప్పుడల్లా ఫీల్డ్ అసిస్టెంట్లను మారుస్తారా...
- అధికారులు ఉత్సవ విగ్రహాలేనా?

విశాలాంధ్ర-చాట్రాయి : ఉపాధి హామీ పథకంలో వైసీపీ లీలలు అన్నీ ఇన్నీ కావని పలువురు అంటున్నారు. ప్రభుత్వం మారిన ప్పుడు, జెండాలు మార్చి న ప్పుడు ఫీల్డ్ అసిస్టెం ట్లను మార్చడం పరిపాటిగా మారిందని పలువురు పేర్కొంటున్నారు. జగన్ ముఖ్యమంత్రి పదవి బాధ్యతలు చేపట్టినప్పటి నుండి నేటి వరకు చాట్రాయి మండలంలో 18 గ్రామ పంచాయతీల పరిధిలో ఏ ఒక్క టీడీపీ నాయకుడిని వైసిపి మండల నాయకత్వం వారివైపు కన్నెత్తి కూడా చూడలేదని పలువురు అంటున్నారు. అదే సందర్భంలో పిచ్చుకలపై బ్రహ్మాస్త్రం వేసినట్లు చిన్న చిన్న ఉద్యోగాలు చేసుకుని బ్రతుకు జీవనం సాగిస్తున్న గ్రామ స్థాయిలో ఉపాధి హామీ పథకంలో పని చేస్తున్నవారిపైన మాత్రం వీరి ప్రతాపం మామూలుగా లేదంటున్నారు. మండలంలో ప్రస్తుతం చనుబండ, కృష్ణా రావుపాలెం చిన్నంపేట, మర్లపాలెం గ్రామాలలో ఉపాధి హామీ పథకంలో ఫీల్డ్ అసిస్టెంట్ లేరు. చిన్నంపేటలో ఫీల్డ్ అసిస్టెంట్‌ను తీసివేయడంతో గతంలో అతను కోర్టు లో న్యాయ పోరాటం చేసి కోర్టు ద్వారా పోస్ట్ సాధించుకున్నా మరల ఫిర్యాదులు విచారణలు కథ మొదలు పెట్టారు. అది అక్కడే వుంది. కృష్ణారావుపాలెంలో మల్లు మోహనరావు విధులు నిర్వహిస్తున్న సందర్భంలో ఆయనను ఆరోజు ఉన్న అధికారి ఎందుకు తీసేశారు... ఏ నాయకుడి ఆదేశాలతో తడికమళ్ళ తారను 10 నెలల క్రితం నియమించారు? మస్తర్లు ఆరోజు ఆమెకు ఎలా ఇచ్చారు? ఇప్పుడు మరల సడన్ గా మస్తర్లు మల్లు మోహన్‌రావు చేతికి ఎలా వెళ్ళాయి...? సోషల్ ఆడిట్ లో మల్లు మోహనరావు కట్టాల్సిన రికవరీ సంగతి మామిడి మొక్కలు వేయించి అప్పచెపుతానని సోషల్ ఆడిట్ టీంకు హామీ ఇచ్చారు. ఇటీవల ఎమ్మెల్యే వచ్చినప్పుడు ఆయనను కలిశారు. ఇప్పుడు నియామకం లేకుండానే మల్లు మోహన్ రావుకు మస్తర్లు ఇవ్వడంతో తారా పోరాటం మొదలు పెట్టింది. మర్లపాలెంలో ఈనాటికి ఫీల్డ్ అసిస్టెంట్ లేరు. మారింది ఏంటంటే ఆరోజు ఎంపిడిఓ వేరు ఈరోజు ఎంపిడిఓ వేరు.ఆరోజైనా ఈరోజైనా ఆదేశాలు ఇప్పించేది మాత్రం ఒకే నాయకు డని ఈ పనులు చేయించేది ఆ నాయకుడే అని పలువురు అంటున్నారు. అదేమని అడిగితే ఎంఎల్ఏతో మాట్లాడదాం... అంతా ఆయన ఇష్టమే అనడం పరిపాటిగా మారిందని పలువురు అంటున్నారు.

రబీకి సాగు నీరు సరఫరా చేయాలి

- జిల్లా కలెక్టర్ ప్రశాంతి

విశాలాంధ్ర - భీమవరం: ఈ రబీ సీజన్లో పశ్చిమగోదావరి జిల్లాలో నీటిని సద్వినియోగం చేసుకొని పంట పొలాలకు సక్రమంగా నీరు అందించాలని జిల్లా కలెక్టరు పి. ప్రశాంతి అధికారులను ఆదేశించారు.బుధవారం జిల్లా కలెక్టరు కార్యా లయం లోని జిల్లా కలెక్టరు ఛాంబర్ లో నీటిపారుదల శాఖ అధికారులతో నిర్వహించిన సమావేశంలో జిల్లా కలెక్టరు మాట్లాడుతూ పంట పొలాలకు ఇప్పటివరకు నాలుగు తడులు ఇవ్వడం పూర్తయ్యిందని, ఐదవతడి నీటిని సరఫరా చేయడం జరుగు తుందని కలెక్టర్ తెలిపారు. పంట పొలాలకు నీటి సరఫరాలో ఎక్కడా ఇబ్బంది తలెత్తకుండా చర్యలు చేపట్టాలని ఆమె అన్నారు. ఇప్పటివరకు జిల్లాలో 70 ఆయిల్ ఎలక్ట్రికల్ ఇంజన్లను సీజ్ చేసినట్టు కలెక్టర్ తెలిపారు. ఏ గ్రామంలో కూడా ఒక్క ఎకరాకు కూడా నీటి సమస్య రాకుండా చూడాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా నీటిపారుదల శాఖ అధికారి పి.నాగార్జున రావు, ఈఈలు, డిఈలు, తదితరులు పాల్గొన్నారు.

వణుదుర్రులో దాహం కేకలు

విశాలాంధ్ర-ముదినేపల్లి : మండలంలో అత్యధిక జనాభా గల వణుదుర్రు గ్రామంలో వేసవి తొలి దశలోనే త్రాగునీటి ఎద్దడి ప్రజలను వెంటాడుతోంది. గ్రామంలో మంచినీటి పథకం ట్యాంకులో ఫిల్టర్ బెడ్లు శుభ్రం చేయకుండా యధావిధిగా సరఫరా చేయడంతో త్రాగునీరుకు ప్రయోజనం లేకుండా పోతోందని స్థానికులు పేర్కొంటున్నారు. బ్లీచింగ్ చేయకుండా నీటిని సరఫరా చేయడంతో నీరు పసర్లుగా మారాయి. తాగునీటి కోసం దూర ప్రాంతంలోని మంచినీటి బావులను ఆశ్రయించాల్సి వస్తుందని మహిళలు వాపోతున్నారు. దీనిపై స్పందనలో ఫిర్యాదు చేసినా ఇప్పటికి సమస్య పరిష్కారం కాలేదని గ్రామస్తులు చిన్నం మాధవరావు , ఉచ్చుల రాజేష్ , పీతల సన్నీ , మాలక్ష్మి , మేరమ్మ తదితరులు గ్రామ కార్యదర్శి జి. రమేష్ కు వినతిపత్రం అందజేశారు.

ప్రయాసతో ఇంటర్ పరీక్షలకు హాజరు

ధర్మాజీగూడెంలో పరీక్షా కేంద్రం ఏర్పాటు చేయకపోవటంతో అధికారులపై విమర్శలు

విశాలాంధ్ర - లింగపాలెం : లింగపాలెం మండలంలోని ఇంటర్మీడియట్ పరీక్షలు రాసే విద్యార్థులకు మొదటి రోజే ఎన్నో ప్రయాసలు ఎదురయ్యాయి. ధర్మాజీ గూడెంలో నాలుగు జూనియర్ కళాశాలల్లో ఇంటర్ మొదటి, రెండో సంవత్సరం చదువుతున్న విద్యార్థులు దాదాపు 600 మంది ఉన్నారు. ఈ కళాశాలలో ఒకటి ప్రభుత్వ జూనియర్ కళాశాల కూడా ఉంది. మరో ప్రైవేటు కళాశాలలో వృత్తి విద్యా కోర్సులు చదువుతున్న వారు ఉన్నారు. మొదటి సంవత్సరం చదువుతూ పరీక్షలు రాసే విద్యార్థులు దాదాపు 300 మంది ఉన్నారు. వీరంతా లింగపాలెం, పెదవేగి, ముసునూరు మండలాలకు చెందిన విద్యార్థులు. వీరందరు ధర్మాజీగూడెంలో తాము చదువుతున్న కాలేజీలకు చేరుకుంటే యాజమాన్యం పరీక్షా కేంద్రానికి వెళ్ళేందుకు బస్సు సౌకర్యం కల్పించారు. ఉదయం 9 గంటలకే పరీక్షలు మొదలవుతాయి. ఒక్క నిమిషం కూడా ఆలస్యం అవ్వకూడదు. లింగపాలెం మండలంలో చదువుతున్న విద్యార్థులు దాదాపు 23 కిలోమీటర్ల దూరంలో ఉన్న చింతలపూడిలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రానికి వెళ్ళాలి. మండలాల నుంచి ధర్మాజీగూడెం ఉదయం 8 గంటలకు చేరుకుంటే బస్సు ఉంటుంది. మారుమూల ప్రాంతాలలోని అధిక సంఖ్యలో విద్యార్థులు ఉన్నారు. వీరంతా ధర్మాజీగూడెంకు సకాలంలో చేరుకోవటానికి పడిన అవస్థలు అన్నీఇన్నీకావు. ఇదంతా పరీక్షలు పూర్తయ్యే వరకు జరిగేదే. వీరంతా ధర్మాజీగూడెం రావటానికి దాదాపు 20 నుంచి 25 కిలోమీటర్ల దూరం ఉంది. పరీక్ష రాసే మండుటెండలో ఇళ్ళకు చేరుకోవటానికి విద్యార్థులు పడిన అవస్థలు చెప్పనలవిగా ఉన్నాయి. ఇటువంటి పరిస్థితుల వల్ల ఏకాగ్రత కోల్పోతున్నామని విద్యార్థులు వాపోతున్నారు. ధర్మాజీగూడెంలో పరీక్షా కేంద్రం నిర్వహిస్తే విద్యార్థులకు ఈ ఇబ్బందులు ఉండేవికావు. ఎన్నో ఆశలతో పరీక్షలకు సిద్ధపడి ఏకాగ్రత కోల్పోయి తప్పిదాలు చేస్తే దీని మూల్యం విద్యార్థుల భవిష్యత్తుకు ప్రమాదమని ప్రతీ ఒక్కరు అంటున్నారు.

నాణ్యమైన సరుకులనే అడగండి

- వినియోగదారుల ప్రయోజనాలకు రక్షణ కల్పించాల్సిందే

విశాలాంధ్ర-ఏలూరు: వినియోగదారుడి ప్రయోజనాన్ని పరిరక్షించి, ఉన్నత నాణ్యతా ప్రమాణాలతో కూడిన ఉత్పాదనలను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం కల్పించిన చట్టాలపట్ల కనీస అవగాహన కలిగి ఉండటం అందరి బాధ్యతని జిల్లా పౌర సరఫరాల అధికారి సత్యనారాయణరాజు అన్నారు.స్థానిక కలెక్టరేట్ లోని గౌతమీ సమావేశ మందిరంలో బుధవారం ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా వినియోగదారుల కమిషన్ సభ్యురాలు వి. శ్రీనాగలక్ష్మీ , జిల్లా వినియోగదారుల సంఘం ప్రతినిధులు కట్టా సత్యనారాయణ, కె. రామచంద్రరావు, డాక్టర్ విజయకృష్ణ, తదితరులను పూలమాలలు, దుశ్శాలువలతో సత్కరించారు. ఈ సందర్భంగా డిఎస్ఓ ఆర్.ఎస్.ఎస్. సత్యనారాయణరాజు మాట్లాడుతూ కాలానుగు ణంగా వినియోగదారుల అవసరాలు మారుతున్న దృష్ట్యా దానికి అనుగుణంగా ఆ చట్టంలో ఉన్న లోటుపాట్లను సమీక్షించి దానిస్థానే కొత్తగా వినియోగదారుల రక్షణ చట్టం 2019లో ప్రభుత్వం అమల్లోకి తీసుకువచ్చిందన్నారు. తద్వారా వినియోగదారులకు సాధ్యమైనంత సత్వర న్యాయాన్ని అందించడానికి వీలైందన్నారు. కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న జిల్లా వినియోగ దారుల కమిషన్ సభ్యురాలు వి. శ్రీనాగలక్ష్మీ మాట్లాడుతూ వస్తువుల నాణ్యత ఇతర వివరాలను తెలుసుకునే హక్కు ప్రతి వినియోగదారుడికి ఉందన్నారు. ఏదైనా ప్రమాదంలో ఇంటి యజమాని మరణించినట్లయితే కుటుంబానికి ఆసరాగా ఉండే విధంగా ప్రవేశపెట్టిన ప్రధాన్ మంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన (పీఎంజేజేబీవై) పథకం ద్వారా రూ.2 లక్షల వరకు ప్రయోజనం పొందవచ్చన్నారు. జిల్లా వినియోగదారుల సంఘం ప్రతినిధులు కట్టా సత్యనారాయణ, కె. రామచంద్రరావు, డా. విజయకృష్ణ తదితరులు మాట్లాడుతూ వినియోగదారుల రక్షణ చట్టంలోని పలు అంశాలను వివరించారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్ఓ డాక్టర్ డి. ఆశ, పౌర సరఫరాల జిల్లా మేనేజరు మంజూభార్గవి, కాలుష్యనియంత్రణ మండలి ఇఇ కె. వెంకటేశ్వరరావు, ఎల్ డిఎం ఎస్.ఎస్. ఎ వెంకటేశ్వరరావు, జిల్లా రెడ్ క్రాస్ సంస్థ కార్యదర్శి బి. బెన్నీ, తదితరుల పాల్గొన్నారు.

వినియోగదారులు అప్రమత్తంగా ఉండాలి

విశాలాంధ్ర -భీమవరం: వినియోగ దారులు మోసపోకుండా అప్రమత్తంగా ఉండాలని వినియోగదారులు మోసపోకుండా తమ శాఖ పర్యవేక్షిస్తుందని తూనికలు కొలతల శాఖ జిల్లా కంట్రోలర్ నాగరాజు అన్నారు. బుధవారం డీఎన్నార్ న్యాయ కళాశాలలో అంతర్జాతీయ వినియోగదారుల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినియోగదారులు వస్తులు కొనుగోలు చేసేటప్పుడు తూకం రాళ్ళు, కొలబద్దలు సక్రమంగా ఉన్నదీ లేనిదీ పరిశీలించుకోవాలన్నారు. వ్యాపారస్తులు చేసే మోసాలను తమకు ఫిర్యాదు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. ప్రిన్సిపాల్ డాక్టర్ కె.రఘురామ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆస్రా సంస్థ ప్రతినిధులు, కళాశాల అధ్యాపకులు మాధవి, చిత్రాలను, చెల్లబోయిన రంగారావు తదితరులు పాల్గొన్నారు.

పిల్లలకు వ్యాధి నిరోధక టీకాలు

విశాలాంధ్ర - గణపవరం: గణపవరం మండలం కాశిపాడు ఆరోగ్య ఉప కేంద్రంలో బుధవారం వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం నిర్వహించినట్లు ఆరోగ్య సహాయకుడు నామాల రాజు తెలిపారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ అప్పుడే పుట్టిన బిడ్డ దగ్గర నుండి 5 సంవత్సరాలు పూర్తయ్యేంత వరకు క్రమం తప్పకుండా షెడ్యూల్ ప్రకారం వ్యాధి నిరోధక టీకాలు వేయించాలని కోరారు. నెలలో మొదటి, మూడవ బుధవారం గ్రామంలో వ్యాధి నిరోధక టీకాల కార్య క్రమం జరుగుతుందని గర్భిణీ లకు రెండు టి.డి డోసులు ఇంజక్షన్లు, 180 ఐరన్ మాత్రలు తొమ్మిది నెలలకు సరిపడే లా ఇవ్వనున్నట్టు ఆయన తెలిపారు. ఈ కార్య క్రమంలో ఏఎన్ఎం శివ కుమారి, ఆశ కార్యకర్తలు వర లక్ష్మీ, కృష్ణ కుమారి అర్హులైన గర్భిణి స్త్రీలు తదితరులు పాల్గొన్నారు.

క్షయ వ్యాధిపై అవగాహన పెంచుకోవాలి

విశాలాంధ్ర - గణపవరం: గణపవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని అన్ని సచివాల యాలలో పి హెచ్ సి వైద్యాధి కారులు డాక్టర్ పి హెచ్ ఆర్ ఎస్ సంతోష్ నాయుడు, పి కిరణ్మయి ఆధ్వర్యంలో బుధవారం ఆయుష్మాన్ భారత్ హెల్త్ అండ్ వెల్నెస్ వై ఎస్ ఆర్ హెల్త్ క్లినిక్ లలో ఆరోగ్యమేళ, మిడ్ లెవెల్ ఎల్ ప్రొవైడర్స్ క్లినిక్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ ఈ క్లినిక్ లో క్షయ వ్యాధిపై అవగాహన కల్పించి క్షయ వ్యాధి లక్షణాలు వివరించారు. 15 రోజులు జ్వరం, జ్వరములో దగ్గు, దగ్గులో కఫం పడుట రక్తం పడుట, బరువు తగ్గుట వంటి లక్షణాలు ఉంటే క్షయ వ్యాధిగా అనుమానించి కళ్లె పరీక్షలు నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ విల్సన్ బాబు, ఎంఎస్ యోహన్, ఎ. కృష్ణ, జి. శ్రీను, ఆశ కార్యకర్తలు, వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

మెగా వైద్య శిబిరం

విశాలాంధ్ర-ఉంగుటూరు: ఉంగుటూరు మండలం కైకరం గ్రామంలో బుధవారం ఆశ్రమం వారిచే ఉచిత మెగా వైద్య శిబిరం గ్రామ సర్పంచ్ నలగాల గోపి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ శిబిరంలో 200 మందికి వైద్య సేవలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. పంచాయతీ సెక్రటరీ ఎస్వీఎస్ నాగేంద్రకుమార్ రెడ్డి, ఆశ్రమ హాస్పిటల్ వైద్యులు పంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

గురుకుల పాఠశాలలో మధ్యాహ్న భోజనం పరిశీలన

విశాలాంధ్ర-ముసునూరు: మధ్యాహ్న భోజన పథకంలో ఎలాంటి అవకతవకలు జరగకుండా చూడాలని ముసునూరు జెడ్పీటీసీ వరికూటి ప్రతాప్ అన్నారు. బుధవారం మండలకేంద్రమైన ముసునూరు గురుకుల పాఠశాలలో మండల విద్యాశాఖాధికారి రత్న కుమార్, ఎంపిడిఓ జి.రాణీలతో కలిసి మధ్యాహ్నభోజనం పరిశీలించారు.ఈ సందర్భంగా జెడ్పీటీసీ ప్రతాప్ మాట్లాడుతూ ఆంధ్రరాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన తరువాత ప్రభుత్వం పాఠశాలలో చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకంలో గోరుముద్ద అనే కార్యక్రమం ద్వారా నాణ్యమైన భోజనం అందించాలని ఉద్దేశ్యంతో మంచి పౌష్టకాహారం అందిస్తున్నారన్నారు. ప్రిన్సిపాల్ శ్రీదేవితో మాట్లాడుతూ భోజనం విషయంలో,చదువు విషయంలో ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలన్నారు. బోధన సిబ్బంది తక్కువ వుండటంతో విద్యార్థులకు అన్ని తరగతుల సిలబస్ పూర్తి చేయడం కష్టమవుతోందని ప్రిన్సిపాల్ తెలిపారు. పై స్థాయిలో మాట్లాడి పూర్తి స్థాయిలో బోధన సిబ్బంది వుండేలా చూస్తానని జెడ్పీటీసీ ప్రతాప్ పేర్కొన్నారు.

తలసేమియా చిన్నారులకు రక్తమార్పిడి

విశాలాంధ్ర-ఏలూరు: ప్రభుత్వ బోధనా ఆసుపత్రి ప్రాంగణంలో ఉన్న రెడ్ క్రాస్ తల సేమియా భవనంలో ఎనిమిది మంది తలసీమియా చిన్నారులకు రక్త మార్పిడిని నిర్వహించినట్లు జిల్లా రెడ్ క్రాస్ చైర్మన్ బి.వి కృష్ణారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా కృష్ణారెడ్డి మాట్లాడుతూ తల సేమియా చిన్నారులకు రక్తమార్పిడికి నెలకు 150 నుంచి 200 యూనిట్ల రక్తం అవసరం అవుతుందని, స్వచ్ఛంద సంస్థలు, కళాశాలలు విద్యార్థులు, ఉద్యోగస్తులు సహకారంతో రక్తదాన శిబిరాలు నిర్వహిస్తున్నప్పటికీ ఇంకా రక్తదాతల కొరత ఉంటుందని అన్నారు. ప్రతి ఒక్కరు రక్తదానంపై అవగాహన కలిగి స్వచ్ఛందంగా రక్తదానం చేసి తలసీమియా చిన్నారులను ఆదుకోవాలని కోరారు. తల సేమియా చిన్నారులతో పాటు వారి తల్లిదండ్రులకు ఉచిత భోజనం ఏర్పాటుచేసిన దాత వి ఎస్ ఆర్ ప్రసాద్ కు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఆర్ ఎస్ ఆర్ కే వరప్రసాదరావు, వి ఎస్ ఆర్ ప్రసాద్, రెడ్ క్రాస్ సిబ్బంది పాల్గొన్నారు.

గోద్రెజ్ పామాయిల్ ఫ్యాక్టరీ కార్మికుల విజయం

విశాలాంధ్ర-చింతలపూడి : చింతలపూడి మండలం సీతానగరం, చింతంపల్లి గోద్రెజ్ పామాయిల్ ఆగ్రోవెట్ కార్మికులు గత రెండు రోజులుగా సమ్మె చేస్తున్నారు. యూనియన్ నాయకులను అక్రమ పద్ధతిలో బదిలీ చేయటం, యాజమాన్య వేధింపులకు నిరసనగా కార్మిక వర్గం సమ్మెకు దిగింది. రెండు రోజుల నుండి ఫ్యాక్టరీ వద్ద కార్మికులు టెంట్లు వేసుకుని బైఠాయించారు. వీరి ఉద్యమానికి సిఐటియు కార్మిక సంఘం అండగా నిలిచింది. గత రెండు రోజుల నుండి సిఐటియు జిల్లా నాయకత్వం కార్మిక వర్గానికి సూచనలు ఇస్తూ ఉద్యమాన్ని నడిపించారు. బుధవారం 12 గంటలకు యాజమాన్యం యూనియన్ నాయకులను చర్చలకు ఆహ్వానించింది. యజమాన్యం యూనియన్ నాయకులు చర్చలు ఫలితంగా అక్రమ బదిలీలను విరమించుకోవ డానికి, కార్మికులపై కక్షసాధింపు చర్యలను చేపట్టబోమని, మిగిలిన సమస్యలను త్వరలో పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో యూనియన్ నాయకులు సంతృప్తి చెంది సమ్మె విరమించారు.

CHANGE OF NAME

I **Vipparthey Savitri, W/o Vipparthey Moses Jai Prakash,** 19-8-29/3, Chinapeta, Bhimavaram, West Godavari District, Andhra Pradesh-534201 have changed my name as **Ganta Savitri, W/o Vipparthi Moses Jai Prakash** (as per Aadhar card) for all purposes.

విశాలాంధ్ర

ఎస్ఆర్‌కెఆర్‌లో ట్రాన్స్-2023పోస్టర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర -భీమవరం: ఎస్ ఆర్ కె ఆర్ ఇంజనీరింగ్ కళాశాల ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో ఈనెల 25వ తేదీన " ట్రాన్స్-2023 " పేరిట జాతీయ స్థాయి విద్యార్థి సింపోజియం నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.జగపతి రాజు అన్నారు. ఇందుకు సంబంధించిన పోస్టరును కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ సాగి రామకృష్ణ నిశాంత్ వర్మ బుధవారం కళాశాలలో జరిగిన కార్యక్రమంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ట్రాన్స సింపోజిఎం కన్వీనర్, ఈసీఈ విభాగం హెడ్ డాక్టర్ ఎన్.ఉదయ్ కుమార్ మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు ట్రాన్స్ పేరిట ప్రతి ఏడాది పలు కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. జాతీయస్థాయి సింపోజియంకు ఫ్యాకల్టీ కోఆర్డినేటర్స్‌గా డాక్టర్ జి.నాగరాజు, డాక్టర్ ఎస్ ఎస్ మోహన్ రెడ్డి, జి. ప్రతిమ, డివిఎస్ భారతి కో కన్వీనర్లుగా వ్యవహరిస్తున్నారు. విద్యార్థి కోఆర్డినేటర్స్‌గా సత్య గణేష్, మణికంఠ సాయి, మోహన్‌లు వ్యవహరిస్తున్నారు.

సింజెంటా బాధిత రైతులకు నష్టపరిహారం అందించాలి

విశాలాంధ్ర- ముసునూరు: సింజెంటా బాధిత రైతులకు నష్ట పరిహారం ఇచ్చి ఆదుకోవాలంటూ జిల్లా రైతు సంఘం అధ్యక్షులు నిమ్మగడ్డ నర్సింహా అన్నారు. బుధవారం మండలంలోని కాట్రేనిపాడు రెవెన్యూ పరిధిలో సుమారు 230 ఎకరాల్లో సింజెంటా మొక్కజోన్న విత్తనం నాటగా ,అవి నేడు పూర్తి దశలో విత్తనాలు రాకపోవడంతో రైతులు గగ్గోలు పెడుతూ ఏలూరు రైతుసంఘం సభ్యులను కలవగా రైతులు మాట్లాడుతూ సింజెంటా మొక్కజోన్న కంపెనీవారు ఎకరానికి మూడున్నర టన్నుల నుండి ఐదు టన్నులు వరకు దిగుబడి వస్తుందని ఆశ చూపించి విత్తనాలు ఇవ్వగా ,కౌలు కాకుండానే ఎకరానికి సుమారు రూ.60-75వేలు వరకుపెట్టుబడి పెట్టగా,అవి నేడు విరుపుడు దశలో ఒకటినర్ర నుండి రెండు టన్నులు మాత్రమే అవ్వడంతో,కనీసం పెట్టుబడి ఖర్చులు కూడా రాకపోవడంతో రైతు సంఘం నాయకులు నిమ్మగడ్డ నర్సింహా కలిసి పంటపొలం పరిశీలించారు. కాట్రేనిపాడులో ధర్నా నిర్వ హించి,మండల వ్యవసాయ కార్యనిర్వహణాధికారి(ఏఓ) ను కలిసి రైతులను మోసం చేసిన సింజెంటా కంపేనీ, ఆ సిడ్ ఆర్గనైజర్లతో మాట్లాడి రైతులకు మేలు చేకూర్చాలని కోరుతూ వినతపత్రం అందచేశారు. లేని పక్షంలో వారి పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని,నాసిరకం సీడ్స్ ఇస్తున్న సీడ్ కంపెనీల పై ప్రభుత్వ అధికారుల పర్యవేక్షణ కూడా వుండా లని కోరారు. సీపీఎం జిల్లా నాయకులు జి.రాజు,మండల వ్యవసాయ కార్మికసంఘం నాయకులు పిల్లి మురళీ, రైతులు సోంగా రమేష్,సోంగా ఆశోక్‌బాబు, సొంగా యోబు , గద్దల రంగారావు,కలపాల నెహ్రు, డి.పండు, సోంగా ప్రకాశ రావు, జి.విజయ్‌కుమార్, జి.బక్కయ్య, సొంగా నాగేశ్వరరావు , సొంగా ఆనందరావు, సొంగా జయరాజు, ఎస్ .రాజు కోరారు.

ఆశా వర్కర్లకు కనీస వేతనం అమలు చేయాలి

విశాలాంధ్ర- ముసునూరు: ఆశావర్కర్లకు కనీసవేతనం రూ.26 వేలు ఇవ్వలంటూ,ప్రభుత్వఉద్యోగుల వలే ఉద్యోగభద్రత కల్పించాలని జిల్లా సిఐటియూ నాయకులు జి.రాజు అన్నారు. బుధ వారం మండలంలోని ముసునూరు పిహెచ్‌సి నందు మండలం లోని 16 గ్రామాల ఆశావర్కర్లతో కలిసి వైద్యులు కిరణ్‌కు వినతిపత్రం అందచేశారు.

తొలి రోజు ఇంటర్ పరీక్షలు ప్రశాంతం

విశాలాంధ్ర - గణపవరం: ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం పబ్లిక్ పరీక్షలు తొలి రోజు ప్రశాంతంగా జరిగినట్లు శ్రీ చింతలపాటి బాపిరాజు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎం రఘు, బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు, హిందీ, సంస్కృతం, ఒకేషనల్ సబ్జెక్టులకు మొదటి సంవత్సరం పరీక్షలకు 304 మంది విద్యార్థులకు గాను 286 మంది విద్యార్థిని విద్యార్థులు హాజరు కాగా 18 మంది గైర్హాజరు అయినట్లు తెలిపారు. ఈ పరీక్ష కేంద్రానికి పర్యవేక్షణ నిమిత్తం గణపవరం మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి గద్దల జ్యోతిర్మయి వసతులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేసినట్లు ప్రిన్సిపాల్ తెలిపారు.

కార్యకర్తల సంక్షేమమే ధ్యేయం

విశాలాంధ్ర- టి నరసాపురం: కార్యకర్తల సంక్షేమమే ధ్యేయంగా తెలుగు దేశం పార్టీ పనిచేస్తుందని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి శీలం వెంకటేశ్వరరావు తెలిపారు. తిరుమలదేవీపేట గ్రామంలో ఇటీవల తెలుగుదేశం కార్యకర్త అనగాని నాగరాజు తల్లి ప్రమాదవశాత్తూ మృతి చెందడంతో బుధవారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి 10 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎల్లప్పుడూ తెలుగు దేశం పార్టీ కార్యకర్తల కుటుంబాలకు అండగా వుంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి తోట లక్ష్మీనారాయణ, తోట వీరాస్వామి నాయుడు, తోట శ్రీను, కాసగాని వీర్రాజు, మన్యం దుర్గారావు, చిరంజీవి, అబ్బదాసరి పండు తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య లక్ష్య సాధనకు గ్రామ టాస్క్ ఫోర్సు కమిటీ

విశాలాంధ్ర-కొయ్యలగూడెం: సుస్థిర అభివృద్ధి లక్ష్యాలలో మూడవ లక్ష్యం సాధించటానికి ప్రతీ గ్రామ స్థాయి టాస్క్ ఫోర్సు కమిటిని ఏర్పాటు కోసం ప్రభుత్వం ఉత్తర్యులు జారీ చేసిందని సచివాలయాల శాఖ సామాజిక ప్రవర్తన మార్పు విభాగం కోఆర్డినేటర్ టి.యన్.స్నేహన్ తెలిపారు. ఈ మేరకు ఫిబ్రవరి 28 తేదీన జారీ అయిన జి.ఓ నెంబర్ 34పై బుధవారం కొయ్యలగూడెం మండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలోని హెల్త్ వర్కర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సామాజిక ఆరోగ్య అధికారులు, ఎ.ఎన్.ఎం లు, ఆశ కార్యకర్తలకు అవగాహన కార్యక్రమం ఎం.పి.డి. ఓ సమావేశ మందిరంలో జరిగింది.ఈ కార్యక్రమంలో స్నేహన్ మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతలు, యుక్త వయసు బాలికల ఆరోగ్య పరిస్థితులు మెరుగు మార్చటానికి ఈ టాస్క్ ఫోర్సు అనివార్యమైందని చెప్పారు. జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ వారి ఆలోచన మేరకు జిల్లాను రక్త హీనత రహిత జిల్లాగా మార్చటానికి ఈ టాస్క్ ఫోర్సు టీం అంకిత భావంతో పరిచేయాలని స్నేహన్ కోరారు . డాక్టర్ వైయస్సార్ హెల్త్ క్లినిక్ లో పని చేసే సామాజిక ఆరోగ్య అధికారి టీం లీడర్ గా , ఎ.ఎన్.ఎం, ఆశా వర్కర్, అంగన్ వాడీ కార్యకర్త , పాఠశాల ఆరోగ్య అంబాసిడర్, గ్రామా సంఘం అధ్యక్షురాలు సభ్యులుగా ఈ టాస్క్ ఫోర్సు టీం నిరంతర పర్యవేక్షణ చేసి రక్తహీన రహిత సమాజం కృషి చేయాల్సి ఉందన్నారు. ఈ కార్యక్రమానికి ఎంపీడీఓ కృష్ణ ప్రసాద్ అధ్యక్షత వహించి మాట్లాడుతూ ఈ టాస్క్ ఫోర్సు టీం ప్రతీ 15 రోజులకోసారి సమావేశం నిర్వహించుకోవాలని సూచించారు. గర్భిణీలు, బాలింతలకు హిమోగ్లోబిన్ పరీక్షలు ప్రతీ నెల నిర్వహించి రికార్డులల్లో పొందు పర్చాలన్నారు. ఈ సమావేశంలో హెల్త్ సూపర్వైజర్ మంగ్రావు,అంగన్ వాడి సూపర్ వైజర్లు నాయోమి రాణి,మంగాయమ్మ, 13 మంది సామాజిక ఆరోగ్య అధికారులు ,25 మంది ఎ.ఎన్.ఎంలు, 30 మంది ఆశావర్కర్లు పాల్గొన్నారు.

ప్రశాంతంగా ఇంటర్ పరీక్షలు

విశాలాంధ్ర- జంగారెడ్డిగూడెం: ఇంటర్ ప్రథమ సంవత్సరం పరీక్షలు బుధవారం ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. పట్టణంలో 7 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఈ 7పరీక్షా కేంద్రాలలో 2647 మంది విద్యార్థులు మొదటి రోజు పరీక్ష వ్రాయవలసి ఉండగా 2467 మంది మాత్రమే పరీక్షకు హాజరయ్యారని 180మంది విద్యార్థులు గైర్హాజయ్యారను కస్టోడియన్ శ్రీనివాస రావు తెలిపారు.ఎస్సై సాగర్ బాబు ఆధ్వర్యంలో పోలీసుల బందోబస్తు మధ్య పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి.

పరీక్షా కేంద్రాల వద్ద మంచినీటి సౌకర్యం,వైద్య సదపాయాలు కల్పించారు.అన్ని పరీక్షా కేంద్రాలలో సిసి కెమెరాలను ఏర్పాటు చేసినట్లు కస్టోడియన్ శ్రీనివాసరావు తెలిపారు.

పొలంబడితో అధిక దిగుబడి

విశాలాంధ్ర-పెంటపాడు: పొలంబడి ద్వారా రైతులు సాగు ఖర్చును తగ్గించుకొని అధిక దిగుబడి పెంచుకునే దిశగా వ్యవసాయ శాఖ అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టరు పి. ప్రశాంతి అన్నారు. బుధవారం పెంటపాడు మండలం ఆకుతీగపాడు గ్రామంలో పొలంబడి కార్యక్రమం ,పెంటపాడు ప్రభుత్వ పోస్టు బేసిక్ స్కూలు మధ్యాహ్నం భోజనం పథకాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికలు తనిఖీలు నిర్వహించారు. ఆకుతీగపాడు గ్రామ పొలాల వద్ద పొలంబడి కార్యక్రమంలో జిల్లా కలెక్టరు పాల్గొని రైతులు,రైతు సంఘాలు రైతు నాయకులతో జిల్లా కలెక్టరు మాట్లాడారు. రైతులతో పంటసాగు, తది తర వివరాలను ఆమె అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ వ్యవసాయంలో చీడపీడలను అరికట్టేందుకు ఇష్టానుసారంగా రసాయన ఎరువులు, పురుగు మందులు వినియోగం వలన సాగు ఖర్చు పెరిగి నాణ్యతలేని ఉత్పత్తులను పొందుతున్నామన్నారు. దీని కారణంగా మార్కెట్ రేటు, లాభాలు గణనీయంగా తగ్గుతున్నాయని ఆమె తెలిపారు. ఈ పరిస్థితులను అధిగమించేందుకే రైతులకు పొలంబడి ద్వారా శిక్షణ అందించడం జరుగుతుందని ఆమె తెలిపారు. భూసార పరీక్షలకు అనుగుణంగా ఎరువులు వాడడం, వాన పాములు, సేంద్రియ ఎరువులు వాడటం, రసాయన ఎరువులు తగ్గించడం, విత్తన శుద్ధితో చీడ పీడలను నివారించుకోవాలన్నారు. పెంటపాడు ప్రభుత్వ పోస్టు బేసిక్ స్కూలులో మధ్యాహ్నం భోజనం పథకం జిల్లా కలెక్టరు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ మధ్యాహ్నం భోజనం మన ఇంటి వద్ద భోజనం ఎలా వుంటుందో ఆ విధంగా ఉండాలన్నారు. మరుగు దొడ్లు ,పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చూడాల న్నారు. జిల్లా కలెక్టరు వెంట ఇన్‌చార్జి జిల్లా జాయింటు కలెక్టరు యం. సూర్య తేజ,ఆర్ డి వో దాసి రాజు, జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కె .శ్రీనివాసరావు, వ్యవసాయ శాఖ అధికారి జెడ్. వెంకటేశ్వరరావు, జిల్లా విద్యాశాఖ అధికారి ఆర్. వెంకటరమణ, తహశీల్దారు జి వి శేషగిరి, వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు పి. మురళీకృష్ణ, యంపిడివో డి. దామోదరరావు, యంఇవో ఎ. శ్రీనివాస రావు, తదితరులు పాల్గొన్నారు.

హక్కుల పట్ల అవగాహన కలిగిఉండాలి

విశాలాంధ్ర-భీమవరం: వస్తువుల నాణ్యత, సామర్థ్యం, స్వచ్ఛత, ధర, ప్రమాణాలకు సంబంధించిన అవగాహన వినియోగదారులకు కలిగించడం ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవం ముఖ్య ఉద్దేశం అని రెవిన్యూ డివిజనల్ అధికారి దాసి రాజు అన్నారు.బుధవారం స్థానిక ఛాంబరు ఆఫ్ కామర్స్ లో ప్రపంచ వినియోగ దారుల హక్కుల దినోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఆర్ డి వో దాసి రాజు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆర్ డి వో మాట్లాడుతూ వినియోగదారుల హక్కుల సమాచారం, అవగాహన ప్రతి వినియోగదారులకు కల్పించ వలసిన బాధ్యత మనఅందరి పై ఉందన్నారు. వినియోగదారుల జిల్లా అధ్యక్షులు బొబ్బిలి బంగారయ్య రూపొందించిన అంతర్జాతీయ వినియోగ దారుల దినోత్సవం సందర్భంగా కరపత్రాలను ఆర్ డి వో దాసి రాజు ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా సివిల్ సప్లై అధికారి యన్.సరోజ,జిల్లా మేనేజరు టి.శివ రామ ప్రసాద్,తూనికలు,కొలతలు శాఖ సహాయ కమిషనరు వి వి నాగ రాజా రావు,జిల్లా వినియోగ దారుల సంఘం అధ్యక్షులు బొబ్బిలి. బంగారయ్య, ఉపాఅధ్యక్షులు మేళం.దుర్గా ప్రసాదు,జి.గోపాల కృష్ణం రాజు, ఏ ఆర్ కె హనుమంత రావు, వివిధ సంఘాల సభ్యులు , తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ లోఓల్టేజ్ సమస్యకు పరిష్కారం

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : విద్యుత్ లో వోల్టేజ్ సమస్య పరిష్కరించడానికి కొయ్యలగూడెం పట్టణంలో నూతనంగా విద్యుత్ స్తంభాలు, ట్రాన్సార్మర్లు నిర్మించడం జరుగుతుందని ఎడిఎ గోపాలకృష్ణ పేర్కొన్నారు. పరిశపూడి గ్రామపంచాయతీ సర్పంచ్ ముప్పిడి విజయ కుమారి అభ్యర్థన మేరకు పంచాయతీ పరిధిలో వోల్టేజ్ ఎక్కువ ఉన్నదని నూతనంగా ట్రాన్స్ ఫార్మర్లు నిర్మించాలని కోరడంతో పట్టణంలో వివిధ ప్రాంతాలలో నూతనంగా ట్రాన్స్‌ఫార్మర్లు విద్యుత్ స్తంభాలు నిర్మిస్తున్నామని ఎఇ రామారావు తెలిపారు. నూతనంగా నిర్మిస్తున్న ట్రాన్స్‌ఫార్మర్లు ప్రాంతాలను గోపాలకృష్ణ పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో పట్టణ లైన్మెన్ మురళీకృష్ణ, ముప్పిడి చిన్నబాబు, విద్యుత్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

ఆక్రమణల తొలగింపునకు శ్రీకారం

విశాలాంధ్ర-ముదినేపల్లి : మండల కేంద్రమైన ముదినేపల్లి గ్రామపంచాయతీ జంక్షన్ కూడలి, ప్రధాన రహదారుల చెంతన చిరు వ్యాపారాలు చేస్తున్న అక్రమణలు తొలగింపునకు ఈనెల 16న శ్రీకారం చుట్టింది. ఇప్పటికే ఈ నెల 4న చిరు వ్యాపారులకు నోటీసులు జారీ చేసింది.13 తో తొలగించమని కోరారు. కొందరు స్వచ్ఛందంగా తొలగించగా , మరికొందరు తొలగించలేదు. రెవెన్యూ , పోలీస్ , వివిధ శాఖల సహకారంతో ఈ ఆక్రమణలు తొలగించనున్నట్లు ఇఓ పిఆర్డి టి విజయసారధి తెలిపారు.

పీహెచ్ సీలో ప్రసవాల సంఖ్యను పెంచాలి

విశాలాంధ్ర-వీరవాసరం: ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రసవాల సంఖ్యను పెంచాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ డి.మహేశ్వరరావు సూచించారు. కొణితివాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను బుధవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీలో భాగంగా పిహెచ్ సి రికార్డులు పరిశీలించి సంతృప్తి చెందారు. అనంతరం సిబ్బంది, ఆశాలతో సమీక్ష సమావేశము నిర్వహించినారు. కొణితివాడ హైస్కూల్ ను సందర్శించి పిల్లలకు రక్తహీనత పరీక్షలు, ఐరన్ ట్యాబ్లెట్ల పంపిణీ కార్యక్రమాలను పరిశీలించి తగిన సూచనలు ఇచ్చారు. కార్యక్రమంలో స్థానిక వైద్యాధికారులు వి.క్రాంతి కుమార్, డాక్టర్ లక్ష్మి అలేఖ్య, ఎంపిహెచ్ఈవో హరి వేంకటేశ్వర్లు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్ ప్రథమ పరీక్షలకు 21 మంది గైర్హాజరు

విశాలాంధ్ర - ముదినేపల్లి : ఇంటర్ ప్రథమ సంవత్సర పరీక్షలు ముదినేపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. తొలి రోజు తెలుగు, సంస్కృతం పరీక్షలకు 21 మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు పరీక్షల నిర్వహణ అధికారి రాంబాబు తెలిపారు. ఈ పరీక్షా కేంద్రంలో మొత్తం 237 మంది విద్యార్థులకుగాను 216 మంది విద్యార్థులు హాజరైనట్లు ఆయన తెలిపారు.

శ్రీవారి హుండీల ఆదాయం రూ.1.83కోట్లు

విశాలాంధ్ర-ద్వారకాతిరుమల : ద్వారకాతిరుమల శ్రీవేంకటేశ్వర స్వామివారి హుండీల ఆదాయాన్ని బుధవారం ఆలయ ఆవరణలో లెక్కించారు. ఆలయ కార్యనిర్వాహణాధికారి వేండ్ర త్రినాధరావు తెలిపిన వివరాల ప్రకారం గడచిన 22రోజులకు నగదు రూపేణా రూ.1,83,76,847లు, బంగారం 266గ్రాములు, వెండి 5కేజీల 518గ్రాములు లభించాయన్నారు. వీటితోపాటు పలు విదేశీ కరెన్సీ నోట్లు లభించాయన్నారు. హుండీల లెక్కింపులో ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఐడియల్ కళాశాల స్వర్ణోత్సవాలకు ఏర్పాట్లు

విశాలాంధ్ర - కాకినాడ : కాకినాడ ఐడియల్ కళాశాల స్వర్ణోత్సవాలకు ఏర్పాట్లు చక చకా సాగిపోతున్నాయి. ఏప్రిల్ 8న కళాశాల గోల్డెన్ జూబ్లీ ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు ఆ కళాశాల పూర్వ విద్యార్థులు ఉత్సాహం చూపుతున్నారు. ఇందుకుగాను పూర్వ విద్యార్థులందరూ కాకినాడలో సమావేశమయ్యారు. వివిధ దేశాల్లోనూ, దేశవ్యాప్తంగా స్థిరపడ్డ కళాశాల విద్యార్థులను ఎలా ఆహ్వానించాలి, వారినందరినీ ఎలా గౌరవించాలి, అనే వాటితో పాటు పలు అంశాలపై కీలక నిర్ణయాలు తీసుకున్నారు. వివిధ హోదాల్లో ఉన్న ఐడియల్ కళాశాల పూర్వ విద్యార్థులను 8వ తేదీన రప్పించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. వచ్చే ఆదివారం కళాశాల విద్యార్థి సంఘాల పాత కమిటీలు వారిని ఆహ్వానించి ఒక సమావేశం నిర్వహించనున్నారు. ఈ సమావేశంలో పూర్తిస్థాయిలో నిర్ణయాలు తీసుకుని ముందుకు వెళ్ళనున్నారు. స్వర్ణోత్సవ వేడుకలకు పూర్వ విద్యార్థులు అందర్నీ భాగస్వాములు చేసేందుకు ఒక ప్రత్యేక కమిటీని కూడా ఏర్పాటు చేశారు. గోల్డెన్ జూబ్లీ ఉత్సవాలను విజయ వంతం చేసేందుకు పూర్వ విద్యార్థులందరూ ఏకతాటిపై రావడం ఆనందాయకమని కళాశాల పూర్వ విద్యార్థుల సంఘ నాయకులు పేర్కొన్నారు.

ప్రశాంతంగా ఇంటర్ పరీక్షలు ప్రారంభం

విశాలాంధ్ర - గోపాలపురం : ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం పరీక్షలు ఎటువంటి అవాఛనీయ సంఘటన లేకుండా ప్రశాంతంగా జరిగినట్లు పరీక్షలు నిర్వహణ అధికారి యువి రమణ, టి .ఉమాదేవి తెలిపారు. బుధవారం ప్రారంభమైన పరీక్షలకు విద్యార్థులు సకాలంలో పరీక్ష కేంద్రాలకు చేరుకున్నారు. 9 గంటలకు ఒక్క నిమిషం దాటిన తరువాత వచ్చిన వారిని అనుమతించేది లేదని ప్రభుత్వం ప్రకటించడంతో విద్యార్థులు పరీక్షా కేంద్రాలకు పరుగులు తీశారు. విద్యార్థులతో పరీక్షల చీఫ్ సూపరెంటెంట్ విద్యార్థులకు నిబంధనాలను ముందుగానే తెలియజేయడంతో మాస్ కాపీయింగ్, ఇతర చెడు మార్గాలకు తావివ్వవద్దని తెలిపారు. శ్రీ గౌతమి జూనియర్ కళాశాలలో 274 మంది హాజరు కావలసి ఉండగా 263 మంది పరీక్షలకు హాజరై 11 మంది గైర్హాజరయ్యారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల కళాశాలలో 351 మంది విద్యార్థులకు గాను 335 మంది హాజరై 16 మంది గైర్హాజరయ్యారని ఉమాదేవి తెలిపారు.

మధుమేహ వ్యాధి నిర్ధారణ పరీక్షలు

విశాలాంధ్ర - పెదపూడి : జి మామిడాడ గ్రామంలోని లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మధుమేహ వ్యాధి నిర్ధారణ పరీక్షలు ఇప్పటి వరకు 1500 పూర్తయ్యాయని క్లబ్ మెంటర్ మండ రాజారెడ్డి తెలిపారు. లయన్స్ క్లబ్ ప్రతినిధులు గత నెల రోజులుగా జి మామిడాడ గ్రామంలో ఇంటింటికి తిరిగి ప్రజలకు మధుమేహా వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేస్తున్నారు. ఈ సందర్భంగా రాజారెడ్డి మాట్లాడుతూ ప్రతి ఇంటిలోని వారందరికి 'ఈ మధుమేహ వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేస్తున్నామన్నారు. మధుమేహం వ్యాధి ఉన్న వారు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పాటించాల్సిన నియమాలపై అవగాహన కల్పిస్తున్నామన్నారు. గ్రామంలో 3000 మందికి పరీక్షలు చేయాలనేది లక్ష్యం కాగా ఇప్పటి వరకు 1500 పూర్తయ్యాయని, ఇంకా 1500 మందికి చేయాల్సి ఉందన్నారు. లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ ఆదేశాలపై గ్రామంలో నిర్ధారణ పరీక్షలు చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి యువరాజారెడ్డి, క్లబ్ ప్రతినిధులు ఆర్.ఏ.ఆర్.కె. చౌదరి, పప్పు రామకృష్ణారెడ్డి, రాయుడు, ద్వారంపూడి వెంకటకృష్ణారెడ్డి, వీరు రాఘవరెడ్డి, వీ.ఆర్.మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

కొట్లాట కేసు నమోదు

విశాలాంధ్ర - పెదపూడి : మహిళపై ఒక వ్యక్తి దాడికి పాల్పడిన సంఘటనలో కోట్లాట కేసు నమోదుచేసినట్లు పెదపూడి ఎస్సై పి.వాసు తెలిపారు. ఆయన బుధవారం తెలిపిన వివరాలు ప్రకారం సంపర గ్రామం శివారు ముక్తేశ్వరం గ్రామానికి చెందిన వాసంశెట్టి అనంతలక్ష్మి, కేతా నాగబాబుకు మధ్య పాత గొడవలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో ఈ నెల 10న అనంతలక్ష్మి కొడుకు రాంబాబు జి.మామిడాడ గ్రామం వెళ్లి వస్తుండగా సంపర శివారు ముక్తేశ్వరం గ్రామం వచ్చే సరికి నాగబాబు అడ్డుకుని ఇద్దరు గొడవపడ్డారు. ఈ విషయం తెలుసుకుని అక్కడికి వెళ్లిన అనంతలక్ష్మిపై నాగబాబు కర్రతో దాడికి పాల్పడ్డాడు. గాయాలపాలైన ఆమెను కాకినాడ జీజీహెచ్‌కు తరలించగా చికిత్స పొందుతోంది. ఈ మేరకు ఆమె ఫిర్యాదుపై కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

కూలీలకు కొలతల ప్రకారంగా వేతనాలు వచ్చేలా చూడాలి

డ్వామా పిడి అడపా వెంకటలక్ష్మి



విశాలాంధ్ర - ప్రత్తిపాడు : ఉపాధి హామీ పథకం పనులపై కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలం రాచపల్లి, ఉత్తరకంచి గ్రామాల్లో జరుగుతున్న ఉపాధి పనులను డ్వామ పిడి అడపా వెంకటలక్ష్మి పరిశీలించారు. కూలీలకు కొలతలు ప్రకారం పని చేసిన రోజు వేతనం 257 రూపాయలు వచ్చేలా చూడాలని, క్షేత్ర సహాయకులకు మొదటి ఫోటో తీసిన నాలుగు గంటలు తరువాత రెండవ ఫోటోను ఎన్ఎంఎంఎస్ యాప్ నందు అప్లోడ్ చేయవలసిందిగా ఆదేశించారు. అనంతరం ప్రత్తిపాడు ఎంపీడీవో కార్యాలయంలో ప్రత్తిపాడు మండలంలో గల 23 గ్రామ పంచాయితీల క్షేత్ర సహాయకులతో పథక సంచాలకులు అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేశారు. సదరు కార్యక్రమంలో ప్రత్తిపాడు 2021-22 ఆర్థిక సంవత్సరముకు గాను పూర్తి చేసిన పని దినాలు 595145 టార్గెట్‌గా ఇచ్చారు. 2022-23 ఆర్థిక సంవత్సరముకు పూర్తి చేసిన పని దినాలు 299702 చేసి యున్నారు. మిగిలిన 295443 పని దినాలు పూర్తి చేయవలసినదిగా ఆదేశిస్తూ ఇచ్చిన లేబర్ టార్గెట్ తగ్గకుండా ఉపాధి వేతన దారులకు డిమాండ్ ఇచ్చి పని కొలతలు ప్రకారం చేయించి ఉపాధి వేతనం 257 రూపాయలు వచ్చేలా పని చేయించవలసినదిగా ఆదేశిస్తూ తగు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎస్. వెంకటాచలం, ఎపిఒ ఎవిబి నాయుడు, సాంకేతిక సహాయకులు, ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

ఉపాధి హామీ కూలీలకు పని కల్పించాలి

విశాలాంధ్ర - భీమవరం : జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా ప్రతి మండలంలో రోజుకు 1200 నుండి 1500 వరకు కూలీలకు పని కల్పించాలని జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి అధికారులను ఆదేశించారు. బుధవారం స్థానిక కలెక్టరేట్ జిల్లా కలెక్టర్ ఛాంబర్‌లో కలెక్టర్ ఎన్ఆర్ఇజిఎఎస్ పనులపై డ్వామా అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పనికి వచ్చిన కూలీలందరికీ ఎస్ యం యం యస్ ద్వారా హాజరు ఆన్లైన్లో నమోదు చేయాలని సూచించారు. అమృత్ సరోవర్ ట్యాంకులు పనులు వెంటనే మొదలు పెట్టాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో 80 అమృత్సర్ ఓవర్ ట్యాంకులకు కాను 33 చెరువుల పనులు పురోగతిలో ఉన్నాయని,4 చెరువు పనులు పూర్తయ్యాయని మిగిలిన చెరువుల పనులు త్వరితగతిన ప్రారంభించాలని కలెక్టర్ సూచించారు. పనిచేసిన కూలీలందరికీ చట్ట ప్రకారం మూడు రోజుల్లోగా పేమెంట్ ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టరు ఆదేశించారు. ఉపాధి హామీ పథకంలో అన్ని అంశాల్లో కూడా జిల్లా వెనుకబడి ఉందని, వచ్చే వారం నాటికి ప్రగతి సాధించకపోయినట్లయితే సంబంధిత ఏపీడీలను సరెండర్ చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టరు హెచ్చరించారు. ఈ సమావేశంలో డ్వామా పిడి ఎస్.టి.వి రాజేశ్వరరావు, ఏపీడీలు వీరాస్వామి, వి.విజయలక్ష్మి,తదితరులు పాల్గొన్నారు.

భార్గవికి మెడికల్ పీజీలో ఆల్ఇండియా ర్యాంక్

విశాలాంధ్ర-పెదపాడు: వసంతవాడ గ్రామానికి చెందిన డాక్టర్ అడ్డగర్ల భార్గవి ఆల్ ఇండియాలో డాక్టర్ ఎండి సీట్లో 3446 టాప్ ర్యాంక్ సాధించి ఉత్తీర్ణులు అయ్యారు. ఈ సందర్భంగా యాదవ యువత ఆధ్వర్యంలో డాక్టర్ అడ్డగర్ల భార్గవికి సన్మానం చేశారు. ఈ సందర్భంగా పెనుబోయిన మహేష్ యాదవ్ మాట్లాడుతూ ఇంత పోటీ ప్రపంచంలో ఆల్ ఇండియాలో కేవలం 40,000 సీట్లు ఉండే ఎండి కోర్సుకి యాదవ సామాజికవర్గానికి చెందినటువంటి డాక్టర్ అడగరాల భార్గవి ర్యాంక్ సాధించడం చాలా గొప్ప విషయం అన్నారు. డాక్టర్ భార్గవి ఉన్నత చదువులు చదువుకుని సొంత ఊరికి ఎన్నో సేవా కార్యక్రమాలు అందించాలని, గొప్ప డాక్టర్ కావాలని ఆకాంక్షించారు. డాక్టర్ భార్గవి మాట్లాడుతూ ఎండి జనరల్ మెడిసిన్ కోర్సులో చేరాలనుకుంటున్నానని, అందరికీ వైద్యం అందించాలనేదే తన లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో నేరుసు కృష్ణ చైతన్య,లోకేష్, అడ్డగర్ల సుబ్బారావు, తమలాల వంశీ,ద్వారక,శివ, డిజె విర్ల హరి తదితరులు పాల్గొన్నారు.

ఎల్ఐసిలో 5% ఐపిఒ విషయం పున: సమీక్షించండి

పార్లమెంట్‌లో రూల్ 377 క్రింద ప్రస్తావన చేసిన కాకినాడ ఎంపీ వంగా గీతావిశ్వనాథ్

విశాలాంధ్ర - కాకినాడ : ఎల్ఐసి కంపెనీలో 5% వాటాను డిజిన్వెస్ట్ చేసి, ప్రారంభ పబ్లిక్ ఆఫర్ (ఐపిఓ)తో బయటకు రావడానికి కేంద్ర ప్రభుత్వ చర్యకు వ్యతిరేకంగా ఎల్ఐసి ఉద్యోగులు, ఏజెంట్లు దేశవ్యాప్తంగా ప్రదర్శనలు చేస్తున్నారు. ప్రభుత్వం ఎల్ఐసిని ప్రైవేటీకరించటం లేదని, ఎల్ఐసిలో నియంత్రణ వాటాను కొనసాగిస్తామని ప్రభుత్వం చెబుతున్నప్పటికి ఇది నమ్మశక్యంగా లేదని, గతంలో జాతీయ ప్రభుత్వ రంగ బ్యాంకులు ప్రైవేటీకరణకు అదే మార్గాన్ని ప్రభుత్వం అనుసరించడం మనం చూశామం ఎల్ఐసి ప్రారంభ పబ్లిక్ ఆఫర్ (ఐపిఒ) ప్రపంచవ్యాప్తంగా మార్కెట్లను కఠినతరం చేస్తున్న సమయంలో, అనేక భారతీయ కంపెనీల ప్రారంభ పబ్లిక్ ఆఫర్లు, తక్కువగా ఉన్నాయి. ఈ నెలలో, విదేశీ పోర్ట్‌ఫోలియో పెట్టుబడిదారులు (ఎఫ్‌పిఐఎస్) భారతదేశం నుండి రూ.38,000 కోట్లను ఉపసంహరించుకున్నారు. 22 నెలల్లో ఇది అత్యధిక విక్రయాలు-అవుట్‌ఫ్లోలు నమోదయ్యాయి. ఈ నేపథ్యంలో ప్రారంభ పబ్లిక్ ఆఫర్ (ఐపిఓ)ను నిరవధికంగా నిలిపివేసి, మార్కెట్‌లను బలోపేతం చేయడానికి చేయడానికి అనుమతించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతూన్నాము ఆర్థిక మంత్రిత్వ శాఖ తన భవిష్యత్తులో నిర్ణయం తీసుకోవడానికి మేనేజ్‌మెంట్, సిబ్బంది, ఏజెంట్లు మరియు పాలసీదారులతో క్షుణ్ణంగా సంప్రదింపులు జరిపి తగిన నిర్ణయం తీసుకోవాలని కోరుతున్నారు. ప్రపంచంలో నమ్మకమైన, లాభాలలో ఉన్న, ఉద్యోగులకు, ఏజెంట్లకు ఉపాధి హామీ మాత్రమే కాక పాలసీహోల్డర్స్‌కు వారి అవసరాలకు అనుగుణంగా ఉపయోగపడుతుంది.

బాల్య వివాహాల పై పల్లంలో అవగాహన సదస్సు

విశాలాంధ్ర - కాట్రేనికోన : బాల్య వివాహాలు నియంత్రించేందుకు ప్రజలలో అవగాహన అవసరమని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా డిఆర్‌డి ఏ ప్రాజెక్టు మేనేజర్, నాడు-నేడు నోడల్ ఆఫీసర్ జి విజయ్ కుమార్ అన్నారు. ప్రాజెక్టు డైరెక్టర్ డాక్టర్ వి. శివ శంకర్ ప్రసాద్ ఆదేశాల మేరకు పల్లం గ్రామంలో డ్వాక్రా సంఘ సభ్యులకు అవగాహన సదస్సు జరిగింది. మండల ఏపియం యం. వేంకటేశ్వర రావు అధ్యక్షతన జరిగిన సదస్సులో విజయ్ కుమార్ మాట్లాడుతూ బాల్య వివాహం జరగడం వల్ల ఆరోగ్య సమస్యలు, కుటుంబ సమస్యలు, సామాజిక నష్టాలు ఏర్పడతాయి అన్నారు. రక్త హీనత అవయవాలు సరిగ్గా లేని బిడ్డలు జన్మించడం మాతా శిశు మరణాలు లైంగిక వ్యాదులు గర్భ స్రావము వంటి సమస్యలు తలెత్తుతాయన్నారు. భారత ప్రభుత్వం చట్ట ప్రకారం ఆడ పిల్లకు 18 సంవత్సరాలు, మగ పిల్లవాడికి 21 సంవత్సరాలు పూర్తి అయిన తరువాత మాత్రమే వివాహం జరపాలన్నారు. బాల్య వివాహాలు జరగనీయకుండా మహిళలు అడ్డుకోవాలని విజయ్ కుమార్ పిలుపునిచ్చారు. అవగాహన సదస్సు అనంతరం ప్రజలను చైతన్య పరిచేందుకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిసి ఎస్ విజయ లక్ష్మీ, గ్రామైక్య సంఘం ప్రతినిధులు పాలేపు వీరవేణి, కర్రీ ధన వత్తి, మల్లాది సీత రామ లక్ష్మీ, విఓఏ లుపా లేపు బేబీ, మల్లాది ధన జ్యోతి, డి.కాసు వేణి, దోమ దుర్గ, పి సత్య వేణి అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

సత్యవతమ్మకు పలువురు నివాళి

విశాలాంధ్ర-చాగల్లు: గౌరిపల్లి గ్రామ మాజీ ప్రెసిడెంట్ తాళ్ళూరి రామకృష్ణ తల్లి సత్యవతమ్మ ఇటీవల మరణించారు. ఈ సందర్భంగా బుధవారం ఆమె చిత్రపటానికి టీడీపీ నేతలు నివాళు లర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. రాజమహేంద్రవరం పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, మాజీ మంత్రి కె.ఎస్ జవహర్‌తో పాటు కొవ్వూరు నియోజకవర్గ టీడీపీ సీని యర్ నాయకులు జొన్నలగడ్డ సుబ్బరాయ చౌదరి, రాజమహేంద్రవరం పార్లమెంట్ టీడీపీ అధికార ప్రతినిధి బూరుగుపల్లి వీర రాఘవులు, జిల్లా వాణిజ్య విభాగ ప్రధాన కార్యదర్శి కోడూరి ప్రసాద్, కొవ్వూరు మాజీ ఏఎంసీ చైర్మన్ వేగి చిన్న, చాగల్లు మండల టీడీపీ సీనియర్ నాయకులు కరుటూరి సతీష్ , గౌరిపల్లి గ్రామ పార్టీ నాయకులు జేజే, గౌరిపల్లి టీడీపీ గ్రామ కమిటీ అధ్యక్షులు తాళ్లూరి సురేంద్ర, మల్లవరం గ్రామ పార్టీ నాయకులు కోడూరి కాశీ, చంద్రవరం గ్రామ పార్టీ ప్రెసిడెంట్ మద్దిపాటి వీర రాఘవులు, మల్లవరం గ్రామ క్లస్టర్ సభ్యులు వెంకట కృష్ణ, గౌరిపల్లి గ్రామ టీడీపీ నాయకులు తాళ్లూరి వెంకట్రావు, గద్దే వీర్రాజు తదితరులు పరామర్శించిన వారిలో ఉన్నారు.

రైతులకు బ్యాంకింగ్ సేవలను చేరువచేయాలి

విశాలాంధ్ర - కాకినాడ : రైతులకు బ్యాంకింగ్ సేవలను చేరువచేసేందుకు బిజినెస్ కరస్పాండెంట్లు తప్పనిసరిగా ప్రతి బుధవారం, గురువారం రైతు భరోసా కేంద్రాల్లో ఉదయం 11 గం. నుంచి 1 గం. వరకు అందుబాటులో ఉండేలా చూడాలని బ్యాంకు అధికారులకు జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ సూచించారు. బుధవారం కాకినాడ కలెక్టరేట్ వివేకానందహాల్‌లో లీడ్ జిల్లా కార్యాలయం ఆధ్వర్యంలో జాయింట్ కలెక్టర్ ఇలక్కియ అధ్యక్షతన 2022-23 ఆర్థిక సంవత్సరం నాలుగో త్రైమాసికానికి సంబంధించి జిల్లా సలహా కమిటీ (డీసీసీ), జిల్లాస్థాయి సమీక్ష కమిటీ (డీఎల్ఆర్‌సీ) సమావేశాలు జరిగాయి. 2022-23 ఆర్థిక సంవత్సరంలో వార్షిక రుణ ప్రణాళిక లక్ష్యాలను చేరుకునేందుకు తీసుకోవాల్సిన చర్యలపై బ్యాంకర్లకు జాయింట్ కలెక్టర్ మార్గనిర్దేశం చేశారు. వ్యవసాయం, అనుబంధ రంగాలకు రుణాలు మంజూరు, కౌలు రైతులకు రుణాలు, విద్యా రుణాలు, ఏపీ టిడ్కో రుణాలు తదితరాలపై సమావేశంలో చర్చించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ రైతులు, కౌలు రైతులతో పాటు పశు సంవర్ధక, మత్స్యరంగ రైతుల సంక్షేమం కోసం వివిధ పథకాలు, కార్యక్రమాలు అమలవుతున్న నేపథ్యంలో వారికి బ్యాంక్ సేవలపై అవగాహన పెంపొందించించి, అవి చేరువయ్యేలా చూడాలని పేర్కొన్నారు. ఏపీ టిడ్కోకు సంబంధించి 5,064 మందికి రుణాలు మంజూరు లక్ష్యం కాగా.. ఇప్పటి వరకు 3,386 మందికి రుణాలు మంజూరయ్యాయని..మిగిలిన దరఖాస్తులను కూడా వీలైనంత త్వరగా పరిష్కరించాలన్నారు. జగనన్న తోడు ఆరో విడతకు సంబంధించి గ్రామీణ, పట్టణ ప్రాంతాల లబ్ధిదారుల దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు.